:: " శ్రీమద్భగవద్గీత " - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (28.01.2021)

01. పల్లవి : సువ్వి సువ్వి సువ్వాలమ్మా ।
నవ్వుచు దేవకి నందను గనియె ॥ ॥ సువ్వి ॥

02. చరణం : శశి వొడచె అలసంబులు గడచె ।
దిశల దేవతల దిగుళ్ళు విడచె ॥ ॥ సువ్వి ॥

03. చరణం : కావిరి విరిసె కంసుడు గినిసె ।
వావిరి పువ్వుల వానలు గురిసె ॥ ॥ సువ్వి ॥

04. చరణం : గగురు పొడిచె లోకము విధి విడిచె ।
మొగులు గురియగ యమునపై నడచె ॥ ॥ సువ్వి ॥

05. చరణం : కలిజారె వేంకటపతి మీరె ।
అలమేల్మంగకు అలుకలు తీరె ।
నాంచారమ్మకు అలుకలు తీరె ॥ ॥ సువ్వి ॥

- - -